## ఇది మన సంప్రదాయం

ఖండ ఖండాంతరాలలో నాగరికత కన్ను విప్పే నాటికే సభ్యతకూ, సంస్కారానికి, నైతిక – ధార్మిక ధర్మాలకు పెట్టింది పేరు మన భరత ఖండం. ఎందరో మహాఋషులు, పుణ్యపురుషులు జన్మించి, ధర్మ మార్గాలు ఆచరించి, ఆ విలువలను మనకు ప్రసాదించిన పుణ్యభూమి మనది.

వేద సంస్కృతిలో అంతర్భాగమైన ఆనాటి సత్సంప్రదాయాలు, సంస్కారాలు మరుగుపడిపోతున్న దుస్థితి పట్టినది. ఈనాడు మనకు, ప్రాశ్చాత్యుల విద్యాప్రభావము చేత భావదాస్యము కలిగి సనాతన భావముల మీద వ్యతిరేకత ఏర్పడిన ప్రస్తుత కాలమిది. మన సంప్రదాయాలు, ఆచారాలు అర్ధంలేనివని త్రోసిపుచ్చేవారి సంఖ్యా ఎక్కువైనది. మన సంస్కృతిలోని అమూల్యమైన విషయాలను మనం మర్చిపోతుంటే .......ప్రాశ్చాత్య దేశాలెన్నో మన వేద సంప్రదాయాలను, విశేషాలను గ్రహించి ఆచరిస్తున్నారు. కనుక మన సంస్కృతిలోని సంప్రదాయాలను ఆచరించుట మన ధర్మం.

## క్షత్రియుల కీర్తి

భారతదేశమునందు ఆవిర్భవించిన నాలుగు ముఖ్య వర్ణములలో మొట్టమొదటిది క్షత్రియ వర్ణము. ఈ ఆధిపత్యము లభించుటకు క్షత్రియులు సుగుణ సంపత్తి కలిగియుండాలి కదా ! కోటలు కట్టి యుద్ధములు చేసి ధర్మము నెలకొల్పి, ప్రజలను పాలించి, పోషించి శత్రువుల నుండి ప్రజలను రక్షించుటకై తమ రక్తధారలను ప్రవహింప చేసిన వారు క్షత్రియులు. ఆంధ్ర క్షత్రియులు కూడా అట్టివారే, కవులను, పండితులను ఇతర కళాకారులను పోషించినారు, అడిగినవారికి లేదనకుండా అగ్రహారాది సంపదల నొసంగిన మేటి దాతలు క్షత్రియులు రణరంగమున వెనుకంజవేయని వీర శిఖామణులు, ఆడితప్పనివారు క్షత్రియులు.

క్రీస్తు పూర్వము క్షత్రియులు ఉత్తర హిందూ స్థానము నుండి దక్షిణా పధమునకు వచ్చి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక క్షత్రియులు శతాబ్దాల క్రిందట ఉత్తరాది రాష్ట్రాలయిన రాజస్థాన్ మొదలగు ప్రాంతాల నుండి వలసలు వచ్చి గోదావరి నదీ పరివాహక ప్రాంతములలో కొందరు, రాయలసీమ ప్రాంత జిల్లాలో మరికొందరు, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా ప్రాంతాలలో స్థిరనివాసము ఏర్పరచుకొని, వ్యవసాయం ముఖ్యవృత్తిగా స్వతంత్ర్య జీవనం ప్రారంభించిరి. అలా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, రాజస్థాన్ మొదలగు ప్రాంతములకు వలసలు పోయి ఆయా ప్రాంతములను బట్టి వేర్వేరు పేర్లతో పిలువబడుచున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో “రాజు”లు గా మధ్యప్రదేశ్‌లో “సింగ్”లు గా రాజస్థాన్‌లో “రాజపుత్రు”లుగా ఉత్తరప్రదేశ్‌లో “బోస్”లుగా ఇంకా వేరే వేరు రాష్ట్రములలో రాజా, సింధియా, విమా, సోలాంకి, ఠాగూర్, సిన్హా, వర్మ అనే నామములతో క్షత్రియులు పిలువబడుచున్నారు.

**క్షత్రియుల లక్షణాలు :** సమాజమున ధర్మ మార్గమున నడిపించు నేతృత్వ లక్షణ సమన్వితమైనది క్షత్రియ జాతి. ప్రజా సమూహమును ఆపదల నుండి రక్షించువాడు క్షత్రియుడు. క్షేత్రధర్మమును అనుసరించి క్షితిని పరిపాలించువాడు క్షత్రియుడు. క్షత్రియులు ఆదికాలం నుండి మానవులకు తలమానికం వంటివారు.

విద్యావీర్యబలం కలిగి త్యాగదృష్టితో పరిపాలన చేయగలిగినవారు, కొట్టవచ్చేటట్టు కనిపించే లక్షణం ఆత్మాభిమానం కలవారు సమాజంలో చొరవగా ముందుకు పోతారు. అడిగినవారికి లేదనకుండా అగ్రహారాది సంపదలు నొసంగిన మేటి దాతలు, రణరంగమున వెనుకంజ వేయని వీర శిఖామణులు, ఆడితప్పనివారు క్షత్రియులు. ఓర్పుకు, శాంతి స్వభావానికి నీతినిజాయితీలకు, నిస్వార్ధ మానవ సేవకు, వినయ విధేయతలకు మారు పేరే క్షత్రియులు.

ఆధునిక కాలమున విద్యావంతులగు క్షత్రియ యువకులు పల్లెలనుండి పట్టణముకు ఇతర దేశములకు కూడా వలస పోయి, ఇతర కులాలవారిని పరిణయము చేసుకొనుటకు సాహసించుచున్నారు. ఇది కడు శోచనీయము. కొందరు క్షత్రియులు పేరు చివర “రాజు” లేక “వర్మ” అను పదములను తీసివేసి పాడు నామములను పెట్టుకొనుచున్నారు. దీని ఫలితంగా ఇతర వర్ణములు నుండి క్షత్రియులను గుర్తించుట సాధ్యంకాక, ఇతరులకు మనకు తేడా లేకుండా పోయింది. క్షత్రియేతరులు కొందరు పేరు పేరు చివరన “రాజు” లేక “వర్మ” అను పదములను తగిలించుకుని మేము కూడా క్షత్రియులమే అని నిరూపించుటకు ప్రయత్నించుచున్నారు. ఇకనైనా మన క్షత్రియ వర్ణములో మార్పురావాలి ! భవిష్యత్కాలమున సుక్షత్రియులెవరో, వారి పూర్వ చరిత్ర ఎట్టిదో, వారి గోత్ర నామములు ఎట్టివో తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది !

## 1. కౌండిన్య గోత్రము

**ఋషిప్రవర :** శ్రీ మద్వసిష్ట మైత్రావరుణ కౌండిన్యత్రయార్షేయ ప్రవరాన్విత కౌండిన్య గోత్ర ః

**రాజప్రవర :** ఇక్ష్వాక శిబి ముచుకుంద ఆదిత్యచోళ మహారాజ ప్రవరాన్విత వర్నాట రాజేంద్ర చోళు మహారాజంశః

### కౌండిన్య గోత్రికులు - హోయసాలులు

ఆంధ్ర క్షత్రియులలోని కౌండిన్య గోత్రికులు హోయసాలులు అనే రాజులు చోళులలో నొక శాఖకు చెందిన సూర్యవంశపు క్షత్రియులు. వీరు ఆదిత్య చోళ మహారాజు వంశమునకు చెందిన సంతతివారు. క్రీ॥శ॥ 12వ శతాబ్ది ప్రారంభమున హోయసాలలు మొదటి భల్లాలుడు చాళుక్య సామంతుడై "బేలూరు" రాజధానిగా చిన్న రాజ్యమును పాలించెను.

## 2. కాశ్యప గోత్రము

**ఋషిప్రవరలు :**

1. శ్రీ మత్కా శ్యపావత్సారనై ధృవత్రయార్షేయ ప్రవరాన్వితకాశ్యపగోత్ర ః (కాశ్యప, అవత్సార, నైధృవ)
2. శ్రీ మత్కా శ్యపావత్సారనై ధృశంభరైభశండిల శాండిల్యసప్తార్షేయ ప్రవరాన్వితకాశ్యపగోత్ర ః

**రాజప్రవర :** కుశ పుండరీక కరికాళచోళ మహారాజ ప్రవరాన్విత కాకతీయ ప్రోలరాజవంశ ః

### కాశ్యప గోత్రులు - కాకతీయులు

కాశ్యప గోత్రమువారు కాకతీయులు, చోళరాజు కరికాలుని వంశజులు. వీరు సూర్యవంశపు క్షత్రియులు. కాశ్యప గోత్రమువారు కాకతీయులు అయినవారి గూర్చి చరిత్రను పరిశోధించగా కాకతీయులు ఏకశిలానగర ప్రభువులు. కులదేవతమైన కాకతీయ దుర్గను ఆరాధించుట వలన వీరు కాకతీయులైరి. వీరి వంశకర్త బేతరాజు అనునది నిర్వివాదాంశము. దుర్జయాన్వయ సంభూతుడైన ఎఱ్ఱనయు, అతని భార్య కామసానియు బేతరాజును కాకతివల్లభు జేసిరని గూడూరు శాసనమున వ్రాయబడింది.

## 3. వసిష్ట గోత్రము

**ఋషిప్రవరలు :** 1. శ్రీమద్వసిష్ఠేంద్ర ప్రవదాభరద్వసుత్రయార్షేయ ప్రవరాన్వితవసిష్ఠ గోత్ర ః (వసిష్ఠ, ఇంద్ర, ప్రమద, అభరద్వసు)

2. **ఏకార్షేయము :** శ్రీమద్వసి, ఏకార్షేయ ప్రవరాన్వితవసిష్ఠ గోత్ర ః

**రాజప్రవర :** రఘు లవ గుహిలమహారాజ ప్రవరాన్విత పరిచ్ఛేది శ్రీ దేవ వర్మమహారాజవంశ ః

### వసిష్ఠ గోత్రికు - పరిచ్ఛేదులు

వసిష్ఠ గోత్రికులందరూ పరిచ్ఛేదులు అనే రాజులు ఈ వంశము వాడుగ మైలమభీముడు పరిచ్ఛేదియట! అనగా తన శిరస్సున తానే ఖండించుకొనెనట. నాటినుండి ఈ వంశము వారికి పరిచ్ఛేదుల అను నామము వచ్చింది. ప్రస్తుతం ఆంధ్ర క్షత్రియుల్లో వసిష్ఠ గోత్రికులందరూ ఈ వంశమునకు చెందిన సంతతివారే. ఈ వంశ మూలపురుషుడు దేవవర్మ. ఈయన సూర్యవంశీయుడు. ఈయన జయాదిత్యునివద్ద సేనాధిపతిగా మండినట్లును, దక్షిణ దండయాత్రలో జయాదిత్యుడు మరణించెననియు, దేవవర్మ, త్రిలింగ దేశమునకు ప్రభువయ్యెననియును (శ్రీ పూసపాటి రాచిరాజు గారు సీసమాలలో వ్రాసినారు)

## 4. ధనంజయ గోత్రము

**ఋషిప్రవరలు :**

1. శ్రీమద్వైశ్వామిత్ర మధుచ్ఛందో ధనుంజయ త్రయార్షేయ ప్రవరాన్విత ధనుంజయ గోత్ర ః
2. శ్రీమదఘమర్షణ మధుచ్ఛందో ధనుంజయ త్రయార్షేయ ప్రవరాన్విత ధనుంజయ గోత్ర ః
3. శ్రీమదాత్రేయ అత్యనానస ధనుంజయ త్రయార్షేయ ప్రవరాన్విత ధనుంజయ గోత్ర ః

**రాజప్రవర :** భరత పరీక్షిత్ విష్ణువర్ధన ప్రవరాన్విత కోటహరిసీమ కృష్ణ మహారాజు వంశ ః

### ధనంజయ గోత్రికులు - చాళుక్యులు

"తూర్పు చాళుక్యులు" వంశములోని వారే ఆంధ్ర క్షత్రియులలోని ధనంజయ గోత్రికులు. వీరి మూల పురుషుడు "కుబ్జ విష్ణువర్ధనుడు". ఇతని భార్య అమణి మహాదేవి. వీరు చంద్ర వంశీయులు. దక్షిణాపథమున తూర్పు సముద్రతీర మందలి వేంగీ మండలమున పరిపాలించుట వలన ఈ చాళుక్యులకు తూర్పు చాళుక్యులు అని పేరు వచ్చింది. వీరు క్రీ॥శ॥ 7వ శతాబ్దమున ప్రథమ పాదమున రెండవ పులకేశి ఘోర యుద్ధమున వేంగీ రాజ్యమును జయించి విష్ణుకుండినులనంత మొందించెను. కుబ్జ విష్ణువర్ధనుడు అన్నగారగు పులకేశి అనుమతితో వేంగీ మండలమునకు స్వతంత్ర పాలకుడయ్యెను. కొల్లేరు సరస్సులో కలియుచున్న తమ్మిలేరు, రామిలేరుల మధ్య వేంగీ రాజధాని యుండెడిది.

# ఆంధ్ర క్షత్రియుల గోత్రములు, గృహనామములు

## 1. ధనుంజయ గోత్రం

(చంద్ర వంశీయులు)

1. అడ్డాల
2. ఈపూరి
3. ఉద్దరాజు
4. ఉయ్యూరి
5. కంకిపాటి
6. కంతేటి
7. కమ్మెల
8. కళ్ళేపల్లి
9. కూనపరాజు
10. కూసంపూడి
11. కొండూరి
12. కొక్కెర్లపాటి
13. కొత్తపల్లి
14. కొప్పెర్ల
15. కొలనువాడ
16. కొల్నాటి
17. కొవ్వూరి
18. కోట జంపన
19. గంధ్రాజు
20. గుంటూరి
21. గూడూరి
22. గొట్టుముక్కల
23. గోకరాజు
24. చెంపాటి
25. చింతలపాటి
26. చెరుకూరి
27. జుజ్జూరి
28. తిరుమల రాజు
29. తోటకూర
30. దండు
31. దంతులూరి
32. దాట్ల
33. దోసపాటి
34. నల్లపరాజు
35. నున్న
36. పచ్చమట్ల
37. పాకలపాటి
38. పూసంపూడి
39. పెన్మెత్స
40. భూపతిరాజు
41. మద్దాల
42. ముందుండి
43. రుద్రరాజు
44. వడ్లమూడి
45. వానపాల
46. వేగిరాజు

## 2. వసిష్ట గోత్రం

(సూర్య వంశీయులు)

1. అంగరాజు
2. అడ్డూరి
3. అల్లూరి
4. ఇందుకూరి
5. ఇసుకపల్లి
6. కాకర్లపూడి
7. కుచ్చెర్లపాటి
8. కొలుకులూరి
9. కోసూరి
10. గణపతిరాజు
11. గురజాల
12. గొడవర్తి
13. చల్లగాళ్ల
14. చిలువూరి
15. చెరకువాడ
16. చోడరాజు
17. దెందుకూరి
18. ధేనువకొండ
19. నంధ్యాల
20. నడింపల్లి
21. పిన్నమరాజు
22. పూసపాటి
23. పేరిచర్ల
24. పొత్తూరి
25. బుద్ధరాజు
26. బెజవాడ
27. భేతాళ
28. మంతెన
29. ములగపాటి
30. యిమ్మడిరాజు
31. రావిపాటి
32. వత్సవాయి
33. వలివర్తి
34. వాడపల్లి
35. వెలగలేటి
36. వేగేశ్న
37. వేజళ్ళ
38. సఖినేటి
39. సాగి
40. సామంతపూడి

## వసిష్ట మరియు ధనంజయ గోత్రములు

1. సాగిరాజు
2. ఏటుకూరి
3. గాదిరాజు
4. చేకూరి
5. బైర్రాజు

## 3. కాశ్యపస గోత్రం

(సూర్య వంశీయులు)

1. ఈదరపల్లి
2. ఉప్పలపాటి
3. కఠారి
4. కనుమూరి
5. గండరాజు
6. గోరింట
7. నంబూరి
8. పాతపాటి
9. బెల్లంకొండ
10. మందపాటి
11. లఖంరాజు
12. సయ్యపురాజు

## 4. కౌండిన్య (స) గోత్రం

(సూర్య వంశీయులు)

1. అద్దేపల్లి
2. అయినంపూడి
3. కలిదిండి
4. కునాధరాజు
5. చిట్రాజు
6. చేమర్తి
7. వర్నాట జంపన
8. ముదునూరి
9. సరిపెల్ల
10. వేములమంద
11. యామనమంద

గమనిక : ధనంజయ, వసిష్ట, కౌండిన్య (స), కాశ్యపస గోత్రికులు సగోత్రములు తప్ప యితర క్షత్రియ గోత్రములకు చెందిన ఎవరితో ఎవరికైనను వివాహ సంబంధములు చేయవచ్చును.

∗ ఒక గోత్రములోని ఇంటి పేర్లు గలవారు అందరూ అన్నదమ్ములతో సమానము ∗

# రాయలసీమ ప్రాంత క్షత్రియల గోత్ర నామములు

**ముఖ్యంగా రాయలసీమ ప్రాంతములో సూర్య వంశ రాజుల, చంద్ర రాజుల వీరి యొక్క గోత్రములు:- ధనంజయ(ఆత్రేస్య), వసిష్ఠ, కశ్యపస/కాశీ, కౌశిక, పసుపతి, శ్రీవత్స, శాండిల్య, దుర్వాస, విశ్వామిత్ర, భరద్వాజ, గోత్రాలు ఉన్నాయి, ఇప్పుడిప్పుడే క్షత్రియ సేవాసమితిలు సంఘాలు కృషి ఫలితంగా రెండు వంశాల వారు కలిసి వివాహ సంబంధాలు పేర్పరుచుకుంటున్నారు.**

**ధనంజయ(ఆత్రేస్య) గోత్ర నామములు:-** అయ్యపురాజు, ఆత్మకూరు, ఆర్లగడ్డ, అకేటి, అనుగొంది, ఆర్వేతి, కర్ణాటకు, కడిమెల్ల, కడవరాజ, కొండ్రాజ, కాశీరాజు, కోనేటి, కీర్తిపాటి, కమ్మెల, కొప్పెల్ల, కంపరాజు, సామనూరి, సాళువ, సమ్మెట, చక్రవర్తుల, చంపాతి, చింతరపల్లి, చిట్టూరి, సిద్దిరాజు, శకునాలు, సిరిగిరి, సాళువ, సుజ్జురి, గంధం, గొబ్బూరి, గుండ్రాజు, గడ్డం, గణితం, గుంటిమడుగు, మల్ రాజు, మందపల్లి, ఎర్రగుడి, రాచకొండ, రుద్రవరం, రేనాటి, రోశిరాజు, రాఘువరాజు, దొడ్డిపల్లి, ఏనుగ, ఉమాపతి, బెడదకోట, బొప్పరాజు, పాండురాజు, దాసరరాజు, నూరపరాజు, నందిమండలం, నోమల్ రాజు, వానపాల, వేంపల్లి, యల్లంరాజు, యరకరాజు, వెంగమరాజు, దుర్వానుల, జగ్గరాజు, లైడి, పాలెపల్లి, పాయనం.

**వసిష్ఠ గోత్ర నామములు:-** అట్లూరి, చమర్తి, చిల్లూరి, మాదిరాజు, ముప్పాల, నడిమివల్లి, నల్లూరి, పాముపర్తి, పందేటి, పీసపాటి, సదాసివ, సాంబరాజు, వలవంటి, ఉర్పి, ఎల్లర్తి, బాలరాజు, భేతాళం, చామర్తి, ఎర్రగుంటల, గోదావర్తి, గురజాల, గుండ్రాజు, ఇమ్మడిరాజు, ఇమ్మలరాజు, ముప్పాళ్ల, ముంగపతి, నాగరాజు, వాత్సవ, సిరివూరి.

**కౌశిక గోత్ర నామములు:-** దళవాయి, సిద్దిరాజు, పొచరాజు, సింహాద్రి, కస్తూరి, తిమ్మరాజు, వరదరాజు.

**కశ్యపస/కాశీ గోత్ర నామములు:-** అలుగునూరు, అనంతరాజు, బాలరాజు, రెడ్డిచెర్ల, దక్షరాజు, చొక్కరాజు, చెడరాజు, యెల్లటురు, రాఘువ, భూపతి, ఛమర్తి, గడి, గౌనిపురం, కుండమూరి, చేతరాజు, చెన్నపాయ, నూరవురాజు, భోగరాజు, జగదాభి, రాయలచెరువు, తిప్పరాజు, తుడూరు, కంచిరాజు, యల్లంరాజు, పోగులదీవి, ఇనుకుల, సీబ్యాల, చేజర్ల, కంపరాజు, అంజిరాజు, వంకేరాజు, యడపల్లి, పాతరపల్లి, దలవామి, లింగరాజు, దళపతి, బుట్టరాజు, దాసనవు, గోవిందరాజు, పెద్దిరాజు, మేడిరాజు, చిన్ననరసయ్యగారి, నాగన్నగారి, వెంకటరాజు, పెనుగొండ, బెల్లకొండ, కొచ్చెర్ల, వెలిగండ్ల, గనిజర్ల, ఉమ్మలరాజు, యర్రంరాజు, రామపరాజు, గుండ్లవల్లి, చెన్నమరాజు, నిమ్మరాజు, ములపాడు, వనిపెంట, వీనిపెంట, వెలవర్తి, గురుడరాజు, సోమలరాజు, యల్లంటి, హస్తి, నంగరాజు, ఛైవులూరి, పద్మరాజు,

గోరంటం, కత్రి, లక్ష్మణరాజా, సోలరాజు, చిరువెళ్ళ, గోరింటాకు, గొబ్బూరి, కక్కెర, కడిమెళ్ల, లక్కం రాజు, ముంగర, పాతపతి, సైదులు, సిరివెళ్ల, సోలరాజు, సోలంకి, ముళ్ళపాటి.

**పసుపతి గోత్ర నామములు:-** అలుగునూరు, అయ్యపరాజు, అనంతరాజు, అంజిరాజు, భీమరాజు, బాలరాజు, బయల్రాజు, బేతరాజు, భోగరాజు, బుట్టంరాజు, చలమరాజు, చిత్రరాజు, చమర్తి, చేజేరిలా, చెన్నపాయి, చెన్నంరాజు, చేవూరు, చిన్ననాగన్నగారి, చిన్ననరసయ్య గారి, చొక్కరాజు, సిబ్యాలా, దొమ్మరాజు, గంగరాజు, కొండూరు, మాణిక్యరాజు, నగర్లపాటి, వరదరాజు, వేంపల్లి, మద్దులూరి, మహీమండలం, దాసనపు, దక్షిరాజు, దళవాయి, గాడి, గౌరీపురం, గోవిందరాజులు, గుండ్లపల్లి, హస్తి, ఇంకులా, జగదాభి, కంచిరాజు, కత్రి, కొచ్చర్ల, కొండూరు, లింగరాజు, మేడిదరాజు, నంద్యాల, నిమ్మరాజు, పద్మరాజు, పాతరపల్లి, పెద్దిరాజు, పెనుకొండ, పొసలదేవి, రాఘువ, రాయదుర్గం, రెడ్డిచెర్ల, సంగరాజు, సొలరాజు, తిప్పరాజు, ఉమ్మలరాజు, వలవర్తి, వానిపంట, వంకేరాజు, వెలిగండ్ల, వెంకటరాజు, యడవల్లి, యెల్లటూరు, యర్రంరాజు.

మాదిరాజు హేమసుందరవర్మ మేరేజ్-కన్సల్టెంట్, పుత్తూరు:86864-73833.